**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189

TEL TEL 12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల శుక్రవారం 13 జూన్ 2025 పేజీలు : 6 వెల : 2.00

# పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధమేఘాలు




ప్రపంచమంతా యుద్ధ భయాలతో మారుమోగుతుంది. మరో యుద్ధం తప్పదా అన్న సందర్భంగా ప్రస్తుతం నెలకొంది. ఇరాన్, ఇరాక్లో ఉన్న తమ వారంతా ఖాళీ చేయాలని ట్రంప్ ఆదేశాలు ఇచ్చారు. పశ్చిమాసియా అత్యంత ప్రమాదకరమని తక్షణమే ఖాళీ చేయాలని సూచించారు. దీంతో ఇరాన్లో ఏదో జరగబోతుందన్న సంకేతాలు వెళ్లాయి. ఇరాన్ అణు స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ పక్కా ప్రణాళిక రచించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఏ క్షణంలోనైనా ఇజ్రాయెల్ దాడి చేయొచ్చని ప్రపంచ మీడియా కథనాలు వెలువరిస్తోంది. ఇరాన్పై దాడికి ఇజ్రాయెల్ పూర్తిగా సన్నద్ధమైపోయినట్లుగా అమెరికా నిఘా వర్గాలు పేర్కొన్నాయి. మరోవైపు ఇజ్రాయెల్ దాడులు చేయొచ్చన్న వార్తలు వినిపిస్తున్న తరుణంలో ఇరాన్ అప్రమత్తం అయింది. ఒకవేళ ఏదైనా జరిగితే అందుకు అమెరికా బాధ్యత వహించాల్సి వస్తుందని ఇరాన్ హెచ్చరించింది. విదేశాల్లో ఉన్న అమెరికా వైమానిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేస్తామని వార్నింగ్ ఇచ్చింది. ఇక ఇరాన్కు చెందిన ఎక్స్ ట్విట్టర్లో "మేము కూడా సిద్ధంగా ఉన్నాం." అంటూ ఒక పోస్ట్ వైరల్ అవుతోంది. ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో ట్రంప్ స్పందిస్తూ.. ప్రస్తుతం పశ్చిమాసియా అత్యంత ప్రమాదకరమని.. దౌత్య సిబ్బంది.. సైనిక కుటుంబాలు తక్షణమే వెనక్కి వచ్చేయాలని ట్రంప్ సూచించారు.

## తమకు న్యాయం చేయాలని కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కు ఆదివాసీలు పాదయాత్ర



కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ వరకు తమకు న్యాయం చేయాలని ఆదివాసీలు పాదయాత్ర చేశారు. అశ్వారావుపేట మండలం రామన్నగూడెంలో నివాసం ఉంటున్న ఆదివాసీలు సర్వే నంబర్ 30, 36, 39లో 1954 నుండి 150 కుటుంబాలు వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తున్నట్లు ఆదివాసి నాయకుడు మడకం నాగేశ్వర్ రావు తెలిపారు. పట్టా పాస్ పుస్తకాలు సైతం ప్రభుత్వం ఇచ్చిందని, అయినప్పటికీ లంకలపల్లి రెవెన్యూ గ్రామం సర్వే నంబర్ ఇదే అంటూ, ఇది అటవీ శాఖకు చెందినదని ఆదివాసీలను ఇబ్బందులు పెడుతూ వ్యవసాయం చేసుకోకుండా అడ్డుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు సైతం 2011లో సదరు భూమి సాగు చేసుకుంటున్న 573 ఎకరాలు ఆదివాసీలదేనని స్పష్టమైన తీర్పు ఇచ్చినప్పటికీ కోర్టు తీర్పును సైతం అధికారులు అమలు చేయకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. గత దశాబ్ద కాలంగా అధికారులు ఈ సమస్యను పట్టించుకోకుండా తమను సేద్యం చేయకుండా అడ్డుకుంటున్నారని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జాయింట్ సర్వే చేయించి మా భూములు మాకు అప్పగించాలని కోరారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## 23 న జర్నలిస్ట్ ల రిలే దీక్షలు



**వనపర్తి జిల్లా,మన వార్త(జూన్12)**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో ఇండ్లు రాని నిరుపేద జర్నలిస్ట్ ల కోసం ఈ నెల 23 వ తేదీ నుండి ధర్నా చౌక్ రిలే దీక్షలు చేపడుతుందని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు వాకిట అశోక్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక టీఎన్జీవో భవన్లో ఏర్పాటుచేసిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్న ఎన్నికల ముందు జర్నలిస్ట్ లకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లో విఫలమైందని మండి పడ్డారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి స్థానిక శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఇండ్లు రాని జర్నలిస్ట్ లకు ఇండ్లు ఇచ్చి ఆదుకుంటామని చెప్పి జాబితా తీసుకొని నేటి వరకు ఎలాంటి కార్యాచరణ చేపట్టలేదని ఆయన తెలిపారు. ఇండ్లు రాని నిరుపేద జర్నలిస్ట్ లు ప్రెస్ క్లబ్ వేదిక గా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి స్థానిక శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం అందజేశామని అయిన కూడ ఆయన ఇందిరమ్మ ఇండ్ల జాబితా లో నిరుపేద జర్నలిస్ట్ ల పేర్లు పెట్టక పోవడం విడ్డూరమన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కు వ్యతిరేకంగా పనిచేసిన పలువురిని సస్పెండ్ చేసన్తూ సమావేశంలో తీర్మానించినట్లు బండి విజయకుమార్ తెలిపారు. ఇటీవల జరిగిన మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్ ఎన్నికలలో యూనియన్ ప్యానల్ కు వ్యతిరేకంగా లోపాయికారిగా ప్రత్యర్థులకు మద్దతు తెలిపిన సూర్య శివకుమార్,ఫోటో స్టూడియో కృష్ణ , చంద్రశేఖర్ గౌడ్. మరి కొంతమందిని ఫెడరేషన్ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొలకల పల్లి గోపాల్ , ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు పసుపుల శ్రీనివాస్ , వర్కింగ్ ప్రెసిడెంట్ గండేటి నరసింహ, నాయకులు రామకృష్ణ, లెనిన్ నరసింహులు, మహిపాల్ రెడ్డి , ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం

## మృతుల్లో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి



అహ్మదాబాద్‌లో చోటు చేసుకున్న ఘోర విమాన ప్రమాదంలో అందులో 241 మంది చనిపోయినట్లు అహ్మదాబాద్ సీపీ తెలిపారు. మృతుల్లో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రుపానీ కూడా మరణించినట్లు కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ ప్రకటించారు. విమానంలో ఉన్న 229 ప్రయాణికులు, ఇద్దరు పైలెట్లు, 10 మంది క్యాబిన్ సిబ్బంది చనిపోయినట్లు అధికారులు స్పష్టం చేశారు. విమానంలో మొత్తం 230 ప్రయాణికులు ఉండగా విశ్వస్ కుమార్ రమేష్ అనే ఒకే ఒక్క ప్రయాణికుడు మాత్రమే ప్రాణాలతో బయటపడినట్లు అధికారులు వెల్లడించారు. విమానంలో ఉన్న వాళ్లు మాత్రమే కాకుండా.. విమానం కూసిన బిల్డింగ్‌లో మధ్యాహ్న భోజనం చేస్తున్న మెడికల్ విద్యార్థులు కూడా మృతి చెందారు. వారు ఎంత మంది చనిపోయారనే విషయం ఇంకా వెల్లడించలేదు. ఇంత ఘోర ప్రమాదంతో యావత్ దేశం ప్రస్తుతం శోకసంద్రంలో మునిగిపోయింది.

## శేరిలింగంపల్లిలో భారీ వర్షం




శేరిలింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద భారీగా వరద నీరు చేరడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొండాపూర్ పరిధిలో పిడుగు కూడా పడినట్లు సమాచారం. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, నల్లగండ్ల పరిధిలో 160 మిల్లీమీటర్ల వర్షం కురిసినట్లు వాతావరణశాఖ తెలిపింది. యూనివర్సిటీ అఫ్ హైదరాబాద్ పరిధిలో 148.5 మి.మీటర్లు, లింగంపల్లి ఎంఎంటీఎస్ పరిధిలో 114 మి.మీటర్లు, చందానగర్ లో 109.8, గచ్చిబౌలిలో 81.3, హఫీజ్ పేట్ లో 50.3, మియాపూర్ 46.3, బీహెచ్ ఈఎల్ లో 26.3 మిల్లీ మీటర్ల వర్షం కురిసినట్లు అధికారులు తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రాంతంలో కేవలం గంట సేపట్లో 114.8 మిల్లీ మీటర్ల వర్షం కురిసినట్లు ప్రకటించారు. భారీ వర్షం నేపథ్యంలో మజీద్ బండ, డోయెన్స్ కాలనీ ప్రాంతాల నుండి గచ్చిబౌలి, కొండాపూర్ వైపు వెళ్లే దారులు నీట మునిగాయి. ఆ ప్రాంతాల గుండా వెళ్లేవారు మరోదారిలో వెళ్లాలని సైబరాబాద్ పోలీసులు ప్రయాణికులకు సూచించారు.

## ఈ నెల 14న జాతీయ లోక్ అదాలత్...



**జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పీ నీరజ....**

**రాజన్న సిరిసిల్ల, జూన్ - 12 ( మన వార్త ప్రతినిధి ప్రవీణ్)**

ఈ నెల 14వ తేదీన శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పీ నీరజ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు, కక్షిదార్లు జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని, ప్రజలకు సంబంధించిన సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించు కోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచించారు

## భూ సమస్యలను పరిష్కరించడం కోసమే భూభారత్ రెవెన్యూ సదస్సులు



**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

**చిన్నశంకరంపేట, జూన్ 12 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

రైతులు భూ భారతి రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని, భూ సమస్యను పరిష్కరించడం కోసమే భూభారతి 28 సదస్సులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనం కలెక్టర్ నాగేష్ అన్నారు. గురువారం చిన్నశంకరంపేట మండలంలోని గవ్వలపల్లి గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సును తహసిల్దార్ మన్నన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ భూభారతి రెవెన్యూ సదస్సు ను ఆకస్మికంగా తనిఖీ చేశారు,రైతులు అందచేసిన దరఖాస్తులను ఆయన పరిశీలించారు, అనంతరం ఆర్డిఓ రమాదేవి సందర్శించి రైతులతో మాట్లాడి భూ భారతి పోర్టల్ చట్టంపై వివరించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ప్రజలు భూ సమస్యలపై దరఖాస్తు చేసుకోగా త్వరలోనే పరిష్కరిస్తామని సూచించారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకోవాలని వాటిని ఆగస్టు 15వ తేదీ లోపు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మన్నన్, ఆర్ ఐ రాజు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభిమానులకే ఇందిరమ్మ ఇండ్లు



**జహీరాబాద్, జూన్ 12 (మన వార్త):** కాంగ్రెస్ పార్టీ అభిమానులకు, కార్యకర్తల బంధువులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నారని మాల మహానాడు సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు దీపక్ ఆకాశ్, బహుజన్ ముక్తి పార్టీ జహీరాబాద్ ఇన్చార్జి చందు మార్షల్ లు పత్రికా ప్రకటనలో ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి కాకుండా, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన వారికి మాత్రమే వచ్చేలా ఆ పార్టీ నాయకులు రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి కాకుండా అధికారంలో ఉన్న పార్టీలకు ఓటేసిన వారికే పథకాలు కట్టబెట్టి రాజకీయ ప్రయోజనాలు పొందడం సరైంది కాదన్నారు. మంజూరు లిస్టులో ఉన్న పేర్లను తొలగిస్తూ, వారికి అనుకూలంగా ఉన్న వారిపేర్లు చేరుస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. లిస్టులో పేరు తొలగించినందుకు మనస్థాపానికి గురై రామాయంపేట మండలం కత్రియాల గ్రామంలో ఓ వ్యక్తి ఆత్మహత్య యత్నం చేసుకోవడం అధికారుల, నాయకుల అక్రమాలకు నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మొలంగూర్ లో ఎంపీడీవో విచారణ..




**శంకరపట్నం:జూన్12(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ విచారణ చేపట్టారు.మండలంలోని మొలంగూర్ గ్రామానికి చెందిన కత్తుల రమక్క అనే ఒంటరి మహిళకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఈ స్థలం మాదేనంటూ గ్రామానికి చెందిన నరహరి మల్లారెడ్డి అనే వ్యక్తి గ్రామపంచాయతీలో ఫిర్యాదు చేశాడు.ఇందిరమ్మ ఇల్లు రద్దు చేశారని సదరు ఒంటరి మహిళ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసింది.కాగా ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ గ్రామపంచాయతీ కార్యాలయంలో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు.కాగా పూదరి తిరుమల్ అనే వ్యక్తి వద్ద మూడు గుంటల స్థలం కొనుగోలు చేశామని తాత్కాలికంగా వేసుకున్న రేకుల షెడ్డుకు సంబంధించిన గ్రామపంచాయతీ రసీదులను చూపించారు.మల్లారెడ్డి అనే వ్యక్తి అమ్మిన భూమిని అమ్మ లేదంటూ నాతో పాటు గ్రామానికి చెందిన ఇంకొందరిని చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని రమక్క ఎంపీడీవో కు వివరించింది.కాగా పట్టా తన పేరిట ఉందని మల్లారెడ్డి ఎంపీడీవోకు వివరించగా అమ్మినట్టు సంతకాలు ఉన్నాయని ఎంపీడీవో పేర్కొన్నారు.పూర్తిస్థాయి విచారణ చేపట్టిన ఎంపీడీవో నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేయనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.ఎంపీడీవో వెంట పంచాయతీ కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్,గ్రామస్తులు ఉన్నారు.

## బురదమయంగా మారిన రోడ్డు...



**ఇబ్బందులు వడుతున్నారు గిరిజన గ్రామాల ప్రజలు**

**ప్రతి రోజూ భయానక కష్టాలతో జీవన ప్రయాణం**

**పట్టించుకోని జిల్లా అధికారులు**

**జైనూర్ : జూన్ 12 ( మన వార్త )** ప్రతినిధి మండలంలోని చింతకర్ర తాడిగూడ కిషన్ నాయక్ తండా లోద్దీగూడ గ్రామానికి వెళ్లి ప్రధాన రహదారి బురదమయంగా పెద్ద పెద్ద గుంతల రాళ్లు మారింది ఆదివాసీ గ్రామాలైన అటవీ ప్రాంతంలో నివసించే ఆదివాసులు తమ గ్రామాలకు వెళ్ళాలంటే నరకయాతన అనుభవిస్తున్నామని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కెరామెరి ఘాట్ సెషన్ నుంచి తాడిగూడ చింతకర్ర కిషన్ నాయక్ తండా గ్రామానికి వెళ్ళాలంటే రోడ్డు పూర్తిగా బురదతో నిండిపోయి ఉండటంతో అత్యవసర సమయంలో అంబులెన్స్ వేళ్ళు లేని పరిస్థితి ఉందని నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు వెంటనే అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి కిషన్ నాయక్ తండా గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు.

## ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాటలో భాగంగా సిరిసిల్లలో విద్యార్థులకు యునిఫామ్స్, పాఠ్య పుస్తకాలు పంపిణీ..



**వేములవాడ , జూన్ 12 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

విద్యతోనే సమాజంలో ఆర్థిక అసమానతలు దూరమవుతాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల పట్టణం గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల యునిఫామ్స్, పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించగా, కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 720 మంది విద్యార్థులకు సామగ్రి పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పుస్తకాలు,యునిఫామ్స్ ఇతర సౌకర్యాలు సద్వినియోగం చేసుకుని ముందుకెళ్లాలని సూచించారు. ప్రతి విద్యార్థి డాక్టర్, ఇంజనీర్, లాయర్ ఇతర ఉన్నత ఉద్యోగాలు, తాము ఎంచుకున్న రంగమే లక్ష్యంగా చదవాలని వాటిని సాధించాలని ఆకాంక్షించారు. దీంతో తమ కుటుంబ ఆర్థిక పరిస్థితిని మార్చుకునే అవకాశం వస్తుందని వివరించారు. ప్రతి విద్యార్థి పుస్తకాలలోని ప్రతి అంశంపై లోతుగా అధ్యయనం చేయాలని సూచించారు. ప్రతిరోజు జరిగే పాటలకు సంబంధించి అంశాలను స్కూలుకు రాకముందే చదివి వెళ్లాలని, దీంతో ప్రతి అంశంపై సమగ్ర అవగాహన వస్తుందని తెలిపారు. పాఠ్యాంశాలలో అనుమానాలను ఉపాధ్యాయులతో చర్చించి నివృత్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ పాఠశాలలోని విద్యార్థులకు అన్ అకాడమీ ద్వారా ఐఐటి, నీట్ తదితర పోటీ పరీక్షలపై శిక్షణ అందించే ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పేరెంట్ టీచర్ మీటింగ్లో సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లాలని, అలాగే ఎంఈఓ, డీఈఓ ఇతర అధికారులు దృష్టికి తీసుకురావాలని సూచించారు. పాఠశాలలో భోజనం తయారు చేసే విభాగంలో కట్టెల పొయ్యిని వెంటనే తొలగించాలని సిలిండర్లపై సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, జిల్లా విద్యాధికారి వినోద్, ప్రధానోపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలకు శాశ్వత పరిష్కారంలి - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**తూప్రాన్ జూన్ 12 (మన వార్తా ప్రతినిధి, పి. ఆంజనేయులుగౌడ్)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సులకు రైతుల నుండి విశేష స్పందన వస్తుందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. తూప్రాన్ మండలంలోని రావెల్లి, మనోహరాబాద్ మండలంలోని రంగాయపల్లి గ్రామంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం అని, ప్రతి భూ సమస్యకు భూ భారతి చట్టం ద్వారా శాశ్వత పరిష్కారం ఉంటుందని తెలిపారు. రైతుల నుండి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిశీలించి, రైతులకు అర్థం అయ్యే విధంగా భూభారతి చట్టం గురించి అవగాహన కల్పించారు.అసైన్డ్ భూములు, సాదబైనామా మరియు ఇతర భూ సమస్యలను పరిష్కస్తామన్నారు.ఈ కార్యక్రమం లో తూప్రాన్ ఆర్. డి. ఓ జయ చంద్రా రెడ్డి, మనోహరాబాద్ తహశీల్దార్ చంద్ర శేఖర్ రెడ్డి, తూప్రాన్ తహసీల్దార్ శ్రీనివాస్ రెవెన్యూ, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణరావు, ఆర్ ఐ ప్రేమ్ కుమార్ , సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ అడా బిర్సావ్




**జైనూర్ : జూన్ 12 ( మన వార్త )** ప్రతినిధి మండలం లోని పట్నాపూర్ గ్రామ పంచాయతీ యందు నేటి నుంచి పున ప్రారంభం అయిన సందర్భంగా పాఠశాలకు విచ్చేసిన విద్యార్థులకు మండల తహసీల్దార్ అడా బిర్సావ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అందరూ చదవాలి ప్రైవేట్ పాఠశాల కన్నా ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది అని తెల్పారు వారితో పాటు ప్రధానోపాధ్యాయులు అరుణ రాజేంద్రప్రసాద్ గజానంద్ వంకీల నందు సరోజ ఇంద్రజ సురేఖ తదితరులు పాల్గొన్నారు.

## యాదవులకు గొల్ల కురుమలకు మంత్రి పదవి ఇవ్వాలి...




**-జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొక్కు దేవేందర్ యాదవ్...**

**రాజన్న సిరిసిల్ల జిల్లా జూన్ 12 (మన వార్త ప్రతినిధి):**

జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో 16 శాతం ఉన్న యాదవులకు గొల్ల కురుమలకు మంత్రి పదవి ఇవ్వాలని గురువారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రెస్ క్లబ్ లో యాదవులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొక్కు దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ 16 శాతం ఉన్న యాదవులకు మంత్రి పదవి ఇవ్వాలని స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి క్యాబినెట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్ లో కూడా యాదవులకు మంత్రి పదవి ఉందని తెలంగాణ వచ్చిన తర్వాత కూడా రెండుసార్లు యాదవులకు మంత్రి పదవి ఉందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వము యాదవులను దూరం పెడుతుందని యాదవులకు మంత్రి పదవి అదేవిధంగా కార్పొరేషన్ చైర్మన్లు ఎమ్మెల్సీలు ఇవ్వాలని యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి బడ్జెట్లో 5వేల కోట్లు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ యాదవ హక్కుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారవేణి చంద్రశేఖర్ యాదవ్,వీర వేణి మల్లేశం యాదవ్,వెంకటేష్ యాదవ్ శ్రీనివాస్ యాదవ్ మారవేణి రాజు యాదవ్ యాదవ కుల బంధువులు పాల్గొనడం జరిగింది.

## గ్రాండ్ విటారా వాహనాలకు ప్రాధాన్యత... లాంచ్ చేసిన మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి



**తూప్రాన్ జూన్ 12 (మన వార్త ప్రతినిధి, పి. ఆంజనేయులు గౌడ్)**గ్రామీణ ప్రాంతాల్లోనూ నెక్స గ్రాండ్ విటారా వాహనాలను కొనుగోలు చేస్తున్నారని, ప్రజలకు అందుబాటు ధరలో నాణ్యతతో కూడిన వాహనాలను నెక్సకంపెనీ అందిస్తుందని తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి పేర్కొన్నారు... గురువారం తూప్రాన్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నెక్సా గ్రాండ్ విటారా అధునాతన వాహనాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో షోరూం మేనేజర్ జీకే రోశయ్య, రిలేషన్షిప్ మేనేజర్ రాముని గారి తరుణ్ గౌడ్, బిజెపి నాయకులు జానకిరామ్ గౌడ్, తాటి విట్టల్, మధు తదితరులు పాల్గొన్నారు..

## మోదీ పాలనకు 11 సంవత్సరాలు పూర్తియైన సందర్భంగా ఫోటో ఎగ్జిబిషన్...



**హాజరైన తెలంగాణ సంఘటన ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి జీ.**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి**

భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలన పూర్తి అవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం రోజు భువనగిరి పట్టణంలోని జగ్జీవన్ రాయ్ విగ్రహం వద్ద 11 ఏళ్ల మోడీ పాలన చిత్రపటల ప్రదర్శనను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సంఘటన ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి జీ , మాజీ ఎమ్మెల్యే పి ధర్మారావు , భరత్ ప్రసాద్ లు పాల్గొని మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఫోటో ఎగ్జిబిషన్ నిర్వహించడం చాలా మంచి ఆలోచన అని దీని ద్వారా మోదీ ప్రభుత్వం అందిస్తున్న సేవలు , పథకాలు గురించి ప్రజలకు తెలుస్తాయనీ , పాకిస్తాన్ కవ్వింపు చర్యలతో దేశ ప్రజలను పొట్టన పెట్టుకుంటే ఆపరేషన్ సింధూర్ తో మహిళ మేజర్ లతో తగిన బుద్ధి చెప్పడం దేశంలోని ప్రజలందరినీ ఒక తాటిపై తీసుకొస్తూ దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని , అలాగే ప్రపంచ స్థాయిలో భారత దేశానికంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు రావడం కేవలం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వల్లే సాధ్యమైందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలతో లబ్ధిదారులు మాట్లాడటం జరిగింది. కుమ్మరి సంఘం నుండి మట్టితో తయారు చేసిన బాటిల్లు వారికి బహుకరించడం జరిగిందన్నారు.అనంతరం శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ , జిల్లా కన్వీనర్ పట్నం కపిల్ , పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం , జిల్లా కో కన్వీనర్ ఉడుత భాస్కర్ , మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ , పోతంశెట్టి రవీందర్ , దాసరి మల్లేషం , చందుపట్ల వెంకటేశ్వర్లు , కర్నాటి ధనంజయ్ , నర్ల నర్సింగ్ రావు , పడల శ్రీనివాస్ , పడమటి జగన్మోహన్ రెడ్డి , మాయ దశరథ , భువనగిరి మాజీ పట్టణ అధ్యక్షులు మాదిరాజు ఉమాశంకర్ రావు , బుల్లెట్ మధురి , రత్నపురం శ్రీశైలం మండల కన్వీనర్ , కో కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులు ఒక కళ కాదు గుర్తింపుకు చిహ్నం....



**తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ.**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి**

పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులు ఒక కళ మాత్రమే కాదు..గుర్తింపుకు చిహ్నం అని రాష్ట్ర గవర్నర్ అన్నారు. గురువారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా , పోచంపల్లి గ్రామంలో ఇక్కత్ చేనేత కార్మికులతో మాట్లాడటమే కాకుండా , పోచంపల్లి టూరిజం టెక్స్ టైల్ పార్కులో పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులను ఆయన పరిశీలించారు. అంతేకాక చేనేత కార్మికులతో ముఖా ముఖి మాట్లాడి చేనేత కార్మికుల సంక్షేమం , వారి స్థితిగతులు , సమస్యలను తెలుసుకున్నారు .అనంతరం రాష్ట్ర గవర్నర్ టెక్స్ టైల్ పార్కు సమావేశ మందిరంలో నేత కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ చేనేత అనేది ఒక కళ అని , ప్రత్యేకించి పోచంపల్లి ఇక్కత్ చీరలు , ఉత్పత్తులు ప్రపంచ ప్రసిద్ధి గాంచాయని , ఇటీవల ప్రపంచ సుందరీ మణుల సందర్శనతో 30 శాతం అమ్మకాలు పెరిగాయని తెలియడం సంతోషమన్నారు. పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులను ఎలా తయారు చేస్తారో తాను స్వయంగా చూసి తెలుసు కున్నానని , గతంలో పోచంపల్లి చీరల పై పుస్తకాల్లో మాత్రమే చదివానని , ఇది తనకు మంచి అనుభవం అని అన్నారు. పోచంపల్లి గ్రామంలో చేనేతలో చాలా మంది నిష్ణాతులు ఉన్నారని , ఆఫ్ సిల్క్ , కాటన్ వంటి అన్ని రకాల ఉత్పత్తులను తయారు చేస్తున్నారని , భవిష్యత్తులో పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులకు మంచి అవకాశాలున్నాయని తెలిపారు. ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉప యోగించుకొని ఐఐటి , ఎన్ఐటి ద్వారా మరింత మెరుగైన విధంగా పోచంపల్లి ఉత్పత్తులను పెంపొందించుకునేందుకు అవకాశాలున్నాయని , పోచంపల్లిలో దశాబ్దాల తరబడి చేనేత కార్మికులు ఉత్పత్తులను తయారు చేస్తున్నారని , ముఖ్యంగా మహిళా కార్మికులు చేనేత చీరల తయారీలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారని , దీని ద్వారా ప్రతి నెల 15 నుండి 20 వేల వరకు వారు సంపాదిస్తున్నారనిశ, అయితే మారుతున్న పరిస్థితుల దృష్ట్యా చేనేత కార్మికులు అదనపు ఆదాయాని కై ప్రభుత్వానికి నివేదిస్తున్నారని దీన్ని దృష్టిలో ఉ ంచుకొని త్వరలోనే మార్కెటింగ్ , డిజైనింగ్ వంటివి ఎలా అభివృద్ధి చేయాలో రాష్ట్ర గవర్నర్ సూచనలను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ఉపేందర్ , భాగ్యలక్ష్మి, యాదగిరి అనే నేత కార్మికులకు నేతన్న రుణాల కింద 5 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. నేతన్న పొదుపు పథకం కింద యాదాద్రి భువనగిరి జిల్లా మొత్తానికి రెండు కోట్ల పదిహేను లక్షల 25 వేల రూపాయల చెక్కును నేత కార్మికులకు అందజేశారు. అంతకుముందు పార్కులో ఏర్పాటు చేసిన పోచంపల్లి ఇక్కత్ పట్టు వస్త్రాలను రాష్ట్ర గవర్నర్ పరిశీలించడమే కాకుండా , నేత కార్మికుల ఇళ్లకు వెళ్లి వారి స్థితి గతులను , జీవన విధానాలను ,ఇక్కత్ ఉత్పత్తుల తయారీలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా డిసిపి ఆకాంక్ష యాదవ్ వందన సమర్పణ చేయగా , రాష్ట్ర గవర్నర్ ఓ ఎస్ డి భవాని శంకర్ , ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వర్షంలో సైతం ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్



**ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య.**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం రామలింగంపల్లి గ్రామంలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య. రామలింగంపల్లి గ్రామంలో చిప్పల శకుంతల ఇస్తారి లబ్ధిదారుల యొక్క ఇందిరమ్మ ఇల్లు పనులకు గురువారం రోజు జోరుగా కురుస్తున్న వర్షంలో సైతం భూమిపూజ తోపాటు శంకు స్థాపనను చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా మాకు సొంతింటి కల ఉండేదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంతో మా కళ నెరవేరిందని సంతోషాన్ని వ్యక్తపరచారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు బీర్ల అయిలయ్యతో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వానలో తడుస్తూ పాల్గొన్నారు.

## మూతబడిన పాఠశాలను పునర్ ప్రారంభించిన ప్రభుత్వ విప్




**ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం యావాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల గత కొన్ని సంవత్సరాల క్రితం మూతపడగా ప్రజా పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య గురువారం రోజు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి లతో కలిసి పాఠశాలను పునర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదే పాఠశాలలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. ఆ తర్వాత సమావేశంలో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నూతన యూని ఫాములను అందజేశారు. తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కొత్తగా ప్రవేశ పెట్టిన అంగన్వాడి కేంద్రంలో చదువుకొనే చిన్నారులకు ఎగ్ బిర్యానీ అనే పథకాన్ని ప్రారంభించి విద్యార్థులకు గుడ్డు బిర్యానీ వండించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. గత రెండు సంవత్సరాలుగా "శాలువాలు వద్దు నోట్ బుక్స్ ముద్దు" అనే నినాదంతో బీర్ల ఫౌండేషన్ కి వచ్చిన నోట్ బుక్స్ ని బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారులకు అందజేయడం జరిగింది.

## జిల్లా ఆస్పత్రిలో వాటర్ ఫిల్టర్ ను ప్రారంభించిన భువనగిరి ఎమ్మెల్యే...



**కుంభం అనిల్ కుమార్ రెడ్డి..కూతురు కీర్తి రెడ్డి.**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఏరియా హాస్పిటల్ లో నూతన వాటర్ ఫిల్టర్ ను గురువారం రోజు మధ్యాహ్నం ప్రారంభించిన భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆయన కూతురు కుంభం కీర్తి రెడ్డి. ఈ సందర్భంగా శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రికి వచ్చే రోగులకు మరియు ఆసుపత్రి సిబ్బందికి మంచినీరు అందించాలనే ఉద్దేశంతో నూతన వాటర్ ఫిల్టర్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి , కూర వెంకటేష్ , మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు , నాయకులు కుక్కదువు సోమయ్య , దేవరకొండ నరసింహ చారి , నానం కృష్ణ , గుర్రాల శ్రీనివాస్ , పెంట ప్రవీణ్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్...



**ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని యాదగిరిపల్లిలో తాళ్లపల్లి లావణ్య ప్రభాకర్ లబ్ధిదారుడి యొక్క ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన మరియు భూమి పూజలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలనలో పేదవారి ఇంటి కలను నెరవేర్చడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటి స్థలం లేని వారికి స్థలాన్ని కేటాయిస్తూ...ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలను అందిస్తుందన్నారు. గత ప్రభుత్వం ఒక్క పేదవానికి కూడా ఇల్లు నిర్మించి ఇవ్వలేదని గుర్తు చేశారు. టిఆర్ఎస్ ది కుటుంబ పాలన అని కాంగ్రెస్ ది ప్రజా పాలన అన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల పట్టణ నాయకులు , కార్యకర్తలు తదితరులు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యతో పాల్గొనడం జరిగింది.

## ముస్లిం మైనార్టి లకు కుట్టు మిషన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యేకసిరెడ్డినారాయణరెడ్డి,రాష్ట మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేద్ ఉల్లా కొత్వాల్



**జూన్ 12 మన వార్తా ప్రతినిధి**

కల్వకుర్తి నియోజకవర్గం,రంగా రెడ్డి జిల్లా ఆమనగల్, తలకొండపల్లి, కడ్తాల , మాడుగుల్, మండలాలకు చెందిన167 మంది ముస్లింలకు ఇంద్రమ్మ మైనార్టీ మహిళా శక్తి పథకం మైనార్టీలకు, కుట్టు మిషన్ల పంపిణీ,మరియు 46 మంది కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ ఈరోజు ఆమనగల్ కళ్యాణి గార్డెన్లో నిర్వహించిన కార్యక్రమంలో కుట్టు మిషన్లు పంపిణీ చేసిన స్థానిక శాసనసభ్యులు కసి రెడ్డి నారాయణ్ రెడ్డి రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేద్ ఉల్ల కోత్వాల్ ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తుంది అన్నారు.రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ మైనార్టీల ఉన్నత చదువు కోసం మైనార్టీ కార్పొరేషన్ ద్వారా స్కాలర్షిప్ లు ఇవ్వడంతో పాటు విదేశాలలో ఉన్నత చదువుల కోసం ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు అయిల్ శ్రీనివాస్ గౌడ్, ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యట గీతా నరసింహ ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యట నరసింహ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,ఆమనగల్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్, తల కొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, మాడుగుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కిషన్ రెడ్డి , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, వివిధ మండలాల ముఖ్య నాయకులు లబ్ధిదారులు అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం...



**మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్**

**చిన్న శంకరంపేట**

**జూన్ 12 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

పేదోడి సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా పేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించడం జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి ఎక్కువ ప్రాధాన్యత నిస్తుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ అన్నారు, చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని రాధే శ్యామ్ ఫంక్షన్ హాల్ లో మండలంలోని 470 మంది నిరుపేదలకు ఇందిరమ్మఇల్లు లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ చేతుల మీదుగా అందజేశారు, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాలలు పున ప్రారంభమైనందున విద్యార్థులకు ఏకరూప దుస్తులను ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ చేతుల మీదుగా అందజేశారు, అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సత్యనారాయణ, మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నుండి 18 నెలలోనే నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, ప్రతి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం తో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు ఏర్పాటు చేయడం జరిగిందని వారన్నారు, స్థానిక ఎమ్మెల్యే సహాయ సహకారాలతో నియోజకవర్గ అన్ని రంగాల్లో అభివృద్ధి చందడం జరుగుతుందని వారు తెలిపారు, గృహనిర్మాణ శాఖ పిడి మాణిక్యం మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ప్రతి ఒక్కరు 400 నుండి 600 ఫీట్లు నిర్మాణం చేసుకోవాలని, ఇంటి నిర్మాణానికి 5 లక్షల ప్రభుత్వం అందించడం జరుగుతుందని తెలిపారు, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రాధాన్యతనిస్తూ మెదక్ నియోజకవర్గం లోని రామాయంపేట శివారులో 200 కోట్ల రూపాయల నిధులు కేటాయించి సుమారు 25 ఎకరాల లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మించడం జరుగుతుందని తెలిపారు, పేదోడి సొంతింటి కల నెరవేరేందుకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. గత పది సంవత్సరాలలో ఏ గ్రామానికి కూడా పేదవారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని, గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించడం జరిగిందని మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించడం జరుగుతుందని ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్, గృహ నిర్మాణ శాఖ పిడి మాణిక్యం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సానా సత్యనారాయణ, మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్ధిరామిరెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు శివకుమార్, మాజీ సర్పంచ్ల రాజు రెడ్డి,జనార్ధన్,కాంగ్రెస్ జిల్లా నాయకులకు గోపాల్ రెడ్డి, యాదవరావు, పడాల శిబిరాములు, మనోజ్ కుమార్, తిగుళ్ల బిక్షపతి, రమేష్ గౌడ్, చిరంజీవి,రాజశేఖర్ రెడ్డి, రాజ్ కుమార్ గౌడ్, అక్బర్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే సహకారంతో 8వ వార్డులో మంచినీటి బోరు



**హర్షం వ్యక్తం చేసిన మాజీ కౌన్సిలర్ స్థానిక ప్రజలు.**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో బిఆర్ఎస్ నేత 8వ వార్డు మాజీ కౌన్సిలర్ పంగ రెక్కల స్వామి మరోసారి తన దాతృత్వాన్ని చాటారు. నెలల తరబడిగా గ్రామస్థులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను భువనగిరి మున్సిపాలిటీ నిధులతో గురువారం రోజు తాగు నీటి బోర్లను వేయించి నీటి సమస్యను పరిష్కరించారు. దీంతో నీరు పుష్కలంగా పడడంతో గ్రామస్థులు ఇక నీటి సమస్య తీరిందంటూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. వివరాల్లోకి వెళితే..భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని 8 , 20 , 21 వార్డులలో తాగునీటి సమస్య నెలకొందని తెలపడంతో.. స్పందించిన స్థానిక శాసనసభ్యులు తమ వార్డులో నెలకొన్న తాగునీటి సమస్యను తీర్చారని స్థానిక వార్డు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పచ్చల్ల జగన్ శ్రీలత , కో ఆప్షన్ సభ్యులు ఇట్టబోయిన సబిత గోపాల్ , కూర సిద్దు , వార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో ఘనంగా పండగ వాతావరణంలో పునః ప్రారంభమైన పాఠశాలలు



**నాగర్ కర్నూల్ జిల్లా.జూన్ 12 మన వార్త ప్రతినిధి**

తొలి రోజు ఉపాధ్యాయుల హాజరు హాజరైన విద్యార్థులు, డీఈఓ రమేష్ కుమార్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృతనిశ్చయంతో పని చేయాలని, విద్యార్థులంతా బాగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ ఆకాంక్షించారు.ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం పాఠశాలల పునః ప్రారంభ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా పండగ వాతావరణం లో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నిర్వహించారని, విద్యార్థులను పాఠశాలల్లోకి పూలతో స్వాగతం పలికి ఆహ్వానించారని డిఇఓ తెలిపారు.నాగర్ కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న 560 ప్రాథమిక పాఠశాలలు,125 ప్రాథమికోన్నత పాఠశాలలు,130 ఉన్నత పాఠశాలలు, 20 కేజీబీవీలు, రెండు మోడల్స్ స్కూల్, ఒక అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల, వివిధ గురుకుల పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయని తెలిపారు. తొలి రోజు ఉపాధ్యాయుల హాజరు శాతం నమోదయిందని, 40 శాతం విద్యార్థులు తొలిరోజు పాఠశాలలకు హాజరయ్యారని డీఈవో రమేష్ కుమార్ తెలిపారు.

## ఘనంగా శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం 20వ వార్షికోత్సవ వేడుకలు...



**చేగుంట జూన్ 12 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

చేగుంట మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ నిర్మాణం పూర్తిచేసుకుని 20 సంవత్సరాలు పూర్తి కావడంతో 20వ వార్షికోత్సవ వేడుకలు అష్టకాల నరసింహరామ శర్మ దివ్య ఆశీస్సులతో మూడు రోజులుగా ఘనంగా అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి, నేడు చివరి రోజు అమ్మవారికి 56 రకాల వివిధ రకాల పిండి వంటలతో తయారుచేసిన తీపి పదార్థాలను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు, శివపార్వతుల కళ్యాణం, పూర్ణాహుతి ఘనంగా నిర్వహించారు, 20 వార్షికోత్సవ ఉత్సవాల సందర్భంగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, దిల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రవీందర్ గుప్తా, జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రపాల్ గుప్తాలు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారిని శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా అష్టకాల విద్యా మనోహర్ శర్మ, నాగరాజు శర్మ లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో భక్తి భావన పెరగాలని దేవాలయ అభివృద్ధి ఇంటింటాయ్ అనే విధంగా 20 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం వార్షికోత్సవాలు ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని, ప్రతి ఒక్కరిలో భక్తి భావనతో పాటు దానధర్మాలు కూడా కలిగి ఉండాలని వారన్నారు, అమ్మవారి కృపా కటాక్షాలు ఈ ప్రాంత ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలందరిపై కూడా ఉండాలని వారన్నారు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ఏడాదిన్నర కావస్తున్న అభివృద్ధి మాత్రం ఎక్కడ ఏది జరగలేదని పంచాయతీ కార్యదర్శులు అప్పుల పాలై సొంత డబ్బులు పెట్టి పనులు చేస్తే ఇప్పటికీ బిల్లులు రాక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఏది కూడా కరెక్ట్ గైడెన్స్ లేదని ఇందిరమ్మ ఇల్లు ఎవరికి వస్తుందో కూడా తెలవని పరిస్థితి నెలకొంటుందని ప్రజలంతా అయోమయంలో పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, గత ప్రభుత్వ హాయంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం పూర్తి అయిన ఇప్పటికీ వాటిని పంపిణీ చేయకపోవడం సిగ్గుచేటు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నగేష్, దేవాలయ కమిటీ చైర్మన్ రాజేశ్వర్, బచ్చు రమేష్, రాఘువ, మహేష్, మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి ముదాం శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ వెంకటలక్ష్మి రఘురాములు, అయిత పరంజ్యోతి, బాలేశం, హనుమయ్య,

## పురుషుల పొదుపు సంఘం ఆధ్వర్యంలో భీమా నగదు అందజేత...



**శంకరపట్నం:జూన్12(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం కన్నాపూర్ పురుషుల పొదుపు సంఘం సభ్యుడు నూనె సాగర్ రోడ్డు ప్రమాదంలో మరణించగా పురుషుల పొదుపు సంఘం ఆధ్వర్యంలో రూ.80వేల నగదును బాధిత కుటుంబానికి సంఘం సభ్యులు గురువారం అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు వంగల రవీందర్,పర్యవేక్షకులు పల్నాడు శ్రీనివాస్ రెడ్డి, ఘనకులు భూస తిరుపతి, పాలకవర్గ సభ్యులు గండికోట రవి,కాటం రత్నాకర్ రెడ్డి, ముత్తోజు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఎగ్ బిర్యాని భోజనం



**ఎగ్ బిర్యానీ తింటూ సంబరపడుతున్న పిల్లలు**

**వాజేడు జూన్ 12 మనవార్త**

చిన్నారుల్లో పోషకహార లోపం లేకుండా భోజనాన్ని రుచికరంగా అందించుటకు వెంకటాపురం ప్రాజెక్ట పరిధిలో వాజేడు మండలం పేరూరు సెక్టర్ 1లో పేరూరు అంగన్వాడీ కేంద్రం 1లో గురువారం రోజున ఎగ్ బిర్యానీ చిన్నారులకు వడ్డించి ప్రారంభించారు.పేరూరు 1 అంగన్వాడీ సెంటర్ లో సెక్టర్ 1 లో సూపర్వైజర్ రాజమ్మ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా తీసుకవస్తున్న అమ్మ మాట -అంగన్వాడీ బాట కార్యక్రమం అంగన్వాడీ సెంటర్ నుండి గ్రామపంచాయతీ సెంటర్ వరకు చిన్నారులు,టీచర్లు, తల్లితండ్రులు,ఆయలు, సూపర్వైజర్ రాజమ్మ నడిచుకుంటూ ప్రీ స్కూల్ ముద్దు ప్రవేట్ స్కూల్ వద్దు అంటు నినాదలు చేసుకుంటూ వెళ్లి వచ్చారు.అనంతరం సెంటర్ లో చిన్నారులకు ఎగ్ బిర్యానీ భోజనం ఆయా వడ్డించారు. చిన్నారులు ఎగ్ బిర్యానీ తింటూ సంబరపాడుతు ఆనందపడ్డారు.సూపర్వైజర్ రాజమ్మ మాట్లాడుతూ అన్ని సెంటర్ లల్లో ఎగ్ బిర్యానీ చిన్నారులకు పెడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీచర్లు చిలకమ్మా, సుప్రియ, రమాదేవి,శివరాజ్రం ఆయలు ఆదిలక్ష్మి,భారతి చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం



**-విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు యూనిఫామ్ లను అందజేసిన...**

**-వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య...**

**హనుమకొండ జూన్ 12(మనవార్త ప్రతినిధి):**విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని,విద్యార్థు లంతా బాగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆకాంక్షించారు.హనుమకొండ లోని పోచంపల్లి,న్యూ శాయంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పునః ప్రారంభ కార్యక్రమానికి ఎంపీ డా.కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు,పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ.నూతన విద్యా సంవత్సరం ప్రారంభోత్సవం సందర్భంగా విద్యార్థులందరికీ ఎంపీ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టిందన్నారు.అందులో భాగంగానే పాఠశాలను ప్రారంభమైన మొదటి రోజున విద్యార్థుల చేతికి యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు అందజేయడం జరిగిందన్నారు. గతంలో తాను కడియం ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు నోట్ బుక్స్, యూనిఫామ్స్ అందజేసినట్లు తెలిపారు. నేడు ఎంపీగా మళ్ళీ పుస్తకాలు అందజేసే అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. ఇటీవల వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని డీఈవోలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాల సమస్యల పట్ల సుదీర్ఘంగా చర్చించినట్లు ఎంపీ తెలిపారు. ప్రజలకు నాణ్యమైన విద్య అందించడం తమ బాధ్యతగా ప్రభుత్వం భావిస్తోందని,అందులో భాగంగా ప్రైవేటు దీటుగా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దుతోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులు,నాణ్యతతో కూడిన విద్యను అందిస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, డీ ఈ ఓ వాసంతి, ఇతర అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరిశునికి ఘనంగా తిరుప్పావడ సేవ...



**-అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి నిత్య కళ్యాణ మహోత్సవం...**

**-నాయనమనోహరంగా వెంకన్న స్వామి తిరువీధి ఉత్సవ సేవ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి**

కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం స్వామివారికి జరిపే అన్న కూటోత్సవాన్నే తిరుప్పావడ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ జరుగుతుంది. ఆ సమయంలో సుమారు 450 కిలోల అన్న ప్రసాదాన్ని , లడ్డు , వడ తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. అనంతరం కర్పూర మంగళ హారతులను సమర్పించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణా భరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 2500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవసేవను ఘనంగా నిర్వహించారు అనంతరం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు చెరవాణి ద్వారా వారి సమాచారాన్ని తెలియపరిచారు.

## కొండగట్టులో గుర్తుతెలియని వ్యక్తి మృతి



**మల్యాల, జూన్ 12(మన వార్త ప్రతినిధి)**

మల్యాల మండలం కొండగట్టు శివారు ప్రాంతంలో గురువారం 50 నుంచి 55 సంవత్సరాల వయసు గల గుర్తు తెలియని వ్యక్తి చనిపోయి ఉన్నాడు. ఎస్సై నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ముత్యంపేట కారోబార్ పైడి రాజేశ్వర్ రావు ఇట్టి విషయాన్ని తెలియపరచగా సంఘటనా స్థలానికి వెళ్లి పరిసరాలను పరిశీలించినట్లు తెలిపారు. కారోబార్ రాజేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

## విద్యార్థులు ఉన్నతంగా ఎదగడానికి బాగా చదువుకోవాలి




**-విద్యార్థులకు గుణాత్మక విద్య అందాలి..**

**-భీమారం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్, ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు పంపిణీచేసిన కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు..**

**హసన్ పర్తి జూన్ 12(మనవార్త ప్రతినిధి):**భీమారం ఉన్నత పాఠశాలలో పాఠశాలలు పున: ప్రారంభ దినోత్సవం సందర్భంగా 55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు పాఠశాలకు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థిని విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు,ఉచిత నోటు పుస్తకాలు మరియు ఉచిత ఏకరూప దుస్తులను అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. శ్రీనివాస్ ఆహ్వానం మేరకు పాఠశాలకు హాజరైన కార్పొరేటర్ రజిత మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని, ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలని, ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల సమస్యలను తీరుస్తూ నాణ్యమైన విద్యను అందించేలా బోధన చేయాలని తెలిపారు.పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని,భీమారం పాఠశాలను మోడల్ పాఠశాలగా తీర్చిదిద్దుటకు తమ వంతు సహకారం ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీధర్,రమాదేవి,తిరుపతి,చేరాలు, ఉషారాణి, రాణి సంయుక్త దేవి, సల్మా సుల్తానా,మస్రత్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో నిందుతునికి 05 సంవత్సరాల జైలు శిక్ష



**వేములవాడ జూన్ 12 ( మన వార్త ప్రతినిధి కట్కూరి ప్రశాంత్ )**

హత్యాయత్నం కేసులో నిందుతునికి 05 సంవత్సరాల జైలు శిక్ష,400/- రూపాయల జరిమాన విధిస్తూ అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజేయ్ కుమార్ జాధవ్ గురువారం రోజున తీర్పు వెల్లడించినట్లు వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ....బోయినపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన వేముల సుమ కొడుకు అయిన వేముల సాయి చరణ్ అనే వ్యక్తి తేదీ 25-10-2020 దసరా సందర్భంగా గ్రామంలోని వేంకటేశ్వర ఆలయం వద్ద జరుగు దసరా సంబరాలకు వచ్చి ఉండగా అదే గ్రామానికి చెందిన కట్ల గంగరాజు %ం/శీ% చంద్రయ్య అనే వ్యక్తి మద్యం సేవించి మద్యం మత్తులో సిమెంట్ ఇటుకతో చరణ్ పై దాడి చేసి చంపడానికి ప్రయత్నం చేయగా చరణ్ తల్లి అయిన వేముల సుమ బోయినపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా అప్పటి ఎస్.ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేయగా దర్యాప్తు అధికారులు అయిన సి.ఐ లు నవీన్ కుమార్, బన్సీలాల్ లు దర్యాప్తు అనంతరం కోర్టు లో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా సి ఎం ఎస్ ఎస్.ఐ రవీంద్రనాయుడు, కానిస్టేబుల్ మధుసూదన్, కోర్టు కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్ లు కోర్టు లో సాక్ష్యులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజీ రెడ్డి వాధించగా కేసు పూర్వపాలను పరిశీలించి అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజేయ్ కుమార్ జాధవ్ నిందుతునికి 05 సంవత్సరాల జైలు శిక్ష,400 రూపాయల జరిమాన విధించినట్లు వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్ తెలిపారు.పైకేసులో నింధితునికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి విచారణ అధికారులు సి.ఐ లు నవీన్, బన్సీలాల్, ఎస్.ఐ శ్రీనివాస్ ప్రస్తుత సి.ఐ శ్రీనివాస్ ఎస్.ఐ రాజ్ కుమార్ లను అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజీ రెడ్డి, సి ఎం ఎస్ ఎస్.ఐ రవీంద్రనాయుడు, సి ఎం ఎస్ కానిస్టేబుల్ మధుసూద్ధన్ కోర్ట్ కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## దేశయిపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పుస్తకాల పంపిణీ




**వరంగల్ జూన్ 12(మనవార్త ప్రతినిధి):**గురువారం దేశాయిపేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక 12వ డివిజన్ కార్పొరేటర్ కావటి కవిత రాజు యాదవ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జూలూరు పద్మ, సామాజిక సేవకుడు డాక్టర్ పాలడుగుల సురేందర్ పాల్గొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చక్రపాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని పౌష్టికాహారం మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని ప్రభుత్వ విద్య ఆర్థిక భారం లేకుండా నాణ్యమైన నిష్ణాతులైన ఉపాధ్యాయులచే బోధిస్తారని ఈ సందర్భంగా దేశై పేటలోని ప్రజలందరూ తమ బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తద్వారా అన్ని సౌకర్యాలు నాణ్యమైన విద్య మంచి ఉత్తీర్ణత శాతం ప్రభుత్వ విద్యలోనే లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగెల్లి సమ్మయ్య, ప్రభాకర్ వ్యాయామ ఉపాధ్యాయులు కన్నెబోయిన నిశాంత్ యాదవ్,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి




**-వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్...**

**హనుమకొండ జూన్ 12(మనవార్త ప్రతినిధి):**జూన్ 14 శనివారం జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపినారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ నెల 14న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో,క్రిమినల్ కంపౌండబుల్ కేసులు,సివిల్ తగాదా కేసులు,ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు,వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు,బ్యాంకు రికవరీ,విద్యుత్ చౌర్యం,చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపినారు.రాజీయే రాజ మార్గమన్నారు.చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు.జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.జిల్లా లోని పోలీస్ అధికారులు,కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుంది.కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని,లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని పోలీస్ కమిషనర్ తెలియజేశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**-జిల్లా వైద్యాధికారి శ్రీరామ్...**

**నార్సింగి జూన్ 12 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాలలో జ్వరం సర్వే నిర్వహించాలని మండల వైద్యాధికారులను జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ ఆదేశించారు, నార్సింగ్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు, ఆసుపత్రిలో ల్యాబ్ రిజిస్టర్లు, రక్త నమూనాలను ఆయన పరిశీలించి పలు సూచనలు సలహాలు చేశారు, పారిశుద్ధం మరియు వెక్టర్ ద్వారా సంక్రమించే వ్యాధులపై ఆయన పలు సూచనలు అందజేశారు, పర్యవేక్షణ సిబ్బంది మెడికల్ ఆఫీసర్లతో ఆయన సమావేశం నిర్వహించి వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు పలు సూచనలు అందజేశారు, వైద్యుల పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది డాక్టర్ హరిప్రసాద్, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ రేఖ, డాక్టర్ వైశాలి, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయం హుండీ 15 రోజుల ఆదాయం రూ.86.85 లక్షలు

**వేములవాడ జూన్ 12 ( మన వార్త ప్రతినిధి)**

శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో గత 15 రోజుల పాటు భక్తుల నుంచి వచ్చిన హుండీ ఆదాయం మొత్తం రూ.86,85,307గా లెక్కించబడింది. ఈ లెక్కింపులో బంగారం 83 గ్రాములు, వెండి 5 కిలోల 500 గ్రాములు స్వీకరించబడినట్టు ఆలయ అధికారులు తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో ఆలయ కార్యనిర్వహణాధికారి వినోద్, ఏసీ కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ, ఏఈఓలు, పర్యవేక్షకులు, మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. భద్రతా పరంగా ఎస్పీఎఫ్ మరియు హోంగార్డు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు కూడా పాల్గొని సహకారం అందించారు. భక్తుల విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనంగా ఈ ఆదాయం నిలిచిందని ఆలయ అధికారులు పేర్కొన్నారు.

## రాజన్న ఆలయం 15 రోజుల హుండీ ఆదాయం రూ.86.85 లక్షలు



**వేములవాడ జూన్ 12 ( మన వార్త ప్రతినిధి )**

రాజన్న ఆలయంలో గత 15 రోజుల పాటు భక్తుల నుంచి వచ్చిన హుండీ ఆదాయం మొత్తం రూ.86,85,307గా లెక్కించబడింది. ఈ లెక్కింపులో బంగారం 83 గ్రాములు, వెండి 5 కిలోల 500 గ్రాములు స్వీకరించబడినట్టు ఆలయ అధికారులు తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో ఆలయ కార్యనిర్వహణాధికారి వినోద్, ఏసీ కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ, ఏఈఓలు, పర్యవేక్షకులు, మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. భద్రతా పరంగా ఎస్పీఎఫ్ మరియు హోంగార్డు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు కూడా పాల్గొని సహకారం అందించారు. భక్తుల విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనంగా ఈ ఆదాయం నిలిచిందని ఆలయ అధికారులు పేర్కొన్నారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం



**-బుగ్గారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేముల సుభాష్..**

**-మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఋణపడి ఉంటాము ఇందిరమ్మ లబ్దిదారులు..**

**జగిత్యాల జిల్లా : బుగ్గారం జూన్ 12 మన వార్త ప్రతినిధి (తౌవిటి వెంకటస్వామి)**

ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి ఇళ్ళు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేసి నిర్మాణాలు ప్రారంభించామని బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్, మండల పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సాగౌడ్ లు అన్నారు.కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు గురువారం ముగ్గులు పోశారు.ఈ సందర్భంగా సుభాష్, నర్సాగౌడ్ లు మాట్లాడుతూ.గత ప్రభుత్వ పాలనలో బుగ్గారం మండల కేంద్రానికి చెందిన బుధారపు కళావతి, బుదారపు లక్ష్మి ల ఇండ్లు అగ్నిప్రమాదం జరిగి దగ్ధం కావడం జరిగిందని సమయంలో ఎవరు ఏమి పట్టించుకోకపోవడంతో మేమే వారికీ ధైర్యం చెప్పామన్నారు.బాధితులకు అప్పటి ప్రభుత్వం నుండి ఎలాంటి సాయం అందలేదని, కనీసం ఎలక్షన్ల ముందు బి ఆర్ ఎస్ పాలనలో ఇచ్చిన డబల్ బెడ్ రూమ్ మంజూరు పత్రాలు కూడా ఇవ్వలేక పోయారని సుభాష్, నర్సాగౌడ్ లు విమర్శించారు.ఘటన జరిగిన సమయంలొ తక్షణ సహాయం కింద వారికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు.వచ్చే ఎన్నికల్లో మన కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని, మా ప్రభుత్వం వచ్చాక మీకు ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తామని ఇచ్చిన హామీ మేరకు మొదటి విడతలోనే మంజూరు చేయించి నిర్మాణాలు ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు భావోద్వేగంతో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారని వారు వివరించారు.

## ఆన్లైన్ జీరో పర్మిట్ ను వెంటనే అమలు చేయాలి



**హనుమకొండ జూన్ 12(మనవార్త ప్రతినిధి):**ప్రభుత్వ పనులకు సంబంధించి చిన్న తరహా ఖనిజాలైన కంకర,మట్టి కోసం ఆన్లైన్ జీరో పర్మిట్ విధానం ద్వారా అనుమతులు తీసుకునే విధంగా కాంట్రాక్టర్లకు అవగాహన కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఇసుక, కంకర,తదితర ఖనిజ వనరులకు సంబంధించి ఆన్లైన్ జీరో పర్మిట్ సిస్టం,టీజీఎండిసి ద్వారా ఇసుక అనుమతులు తీసుకునే విధానంపై మైనింగ్, టీజీఎండిసి,రెవెన్యూ,పోలీస్, రవాణా,తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఇసుక,మట్టి, కంకర, చిన్న తరహా ఖనిజ వనరులు, అనుమతులు తదితర మైనింగ్ అంశాలకు సంబంధించిన వివరాలను జిల్లా మైనింగ్ శాఖ ఏడి రవిశంకర్ వివరించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఆన్లైన్ జీరో పర్మిట్ ను అధికారులు అమలు చేయాలని అన్నారు. ఇంజనీరింగ్ శాఖల అధికారులు ప్రభుత్వ పనులను చేపట్టిన కాంట్రాక్టర్లు ఆన్లైన్ జీరో పర్మిట్ కు దరఖాస్తు చేసినట్లయితే వెంటనే ఆమోదించాలన్నారు.తద్వారా జీరో ఆన్లైన్ పర్మిట్ విధానం ఏర్పరచి ఎక్కడ కూడా అక్రమ ఖనిజ రవాణా జరగకుండా చర్యలు తీసుకున్నట్లవుతుందన్నారు. ఇంజనీరింగ్ శాఖలకు ఎంత మేరకు ఇసుక అవసరం అవుతుందో విధిగా టీజీఎండిసికి సమర్పించాలన్నారు. 1,2 ఆర్డర్ల వాగులలో ఇసుక అక్రమ రవాణా, ఇసుక వెలికితీతకు సంబంధించి జిల్లాలో పరిపాలన పరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఇసుక విధానం,అనుమతులు ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి.గణేష్,హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ,ఏసీపీలు,వివిధ ఇంజనీరింగ్ విభాగాల జిల్లా అధికారులు,తహసిల్దార్లు,రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## గడప గడపకు కేంద్ర ప్రభుత్వ పథకాలను చేర్చాలి




**-ఆ దిశగా ప్రతి ఒక్కరం కృషిచేద్దాం..**

**-బుగ్గారం మండల బిజెపి మేడవేణి శ్రీధర్..**

**జగిత్యాల, జూన్ 12: మన వార్త ప్రతినిధి (తౌవిటి వెంకటస్వామి)**

గడప గడపకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు గడప గడప కు బీజెపిని చేర్చేందుకు మనందరం సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని బుగ్గా రం మండల బీజెపి పార్టీ అధ్యక్షులు మేడవేణి శ్రీధర్ పిలుపు నిచ్చారు. గురువారం బుగ్గారం మండల కేంద్రంలో బీజేపీ కార్యవర్గ సమావేశం జరుగగా ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, స్వచ్ఛ భారత్ కన్వీనర్ రాజేష్ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో శ్రీధర్ మాట్లాడుతూ 11ఏండ్ల నరేంద్ర మోడీ పాలనలో వికసిత్ భారత్ లాగా దేశం పరుగులు పెడుతోందాన్నారు. ప్రపంచ దేశాల్లో ఆర్థిక అభివృద్ధి లో గతంలో 11 వ స్థానం లో ఉన్న భారత్ ను నేడు నరేంద్ర మోడీ నాలుగవ స్థానం లో నిలిపాదన్నారు. ఎన్నో దేశ పటిష్ట నిర్ణయాలతో మిగతా ప్రపంచ దేశాలే నివ్వెరబోయే పరిస్థితులు నెలకొన్నయ న్నారు. భారత శత్రు దేశమైన పాకిస్తాన్ కు ఇటీవలే సింధూర్ తో చుక్కలు చూపించిన ఘనత నరేంద్ర మోడీదని కొనియాడారు. ఈ కార్యక్రమం లో బుగ్గారం మండల ప్రధాన కార్యదర్శి మందపల్లి శ్రీనివాస్ దొన కొండ అనిల్, బిజెపి మండల ఉపాధ్యక్షులు కేతి రవీందర్ రెడ్డి బండారి సత్తన్న, కార్యదర్శి నరేష్ సునీల్ , కిషన్ మోర్చా ఉపాధ్యక్షులు కందునూరు లచ్చయ్య, బీజేవైఎం మండల అధ్యక్షులు చీపిరిశెట్టి మధుకర్, భూత్ అధ్యక్షులు వడకాపురం సతీష్ చెట్ల సునీల్, పంచిత మల్లేష్ గడ్డం మహేష్ గోలి లింగారెడ్డి సంపత్ రావు తదుపరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులపై కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం..



**-వైద్యుల, సిబ్బంది కొరత తో, మందులు లేక రోగుల అవస్థలు...**

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి..**

**జమ్మికుంట, జూన్ 12( మన వార్త ప్రతినిధి):**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఆస్పత్రుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాల పరిస్థితి, రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆయన ఆరా తీశారు. అందుబాటులో ఉన్న వైద్యులతో మాట్లాడి ఆసుపత్రిలో ఉన్న ఇబ్బందులు, సమస్యలను తెలుసుకున్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా జమ్మికుంట ఆసుపత్రిలో రోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మందులు లేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఆసుపత్రులలో వివిధ విభాగాలకు సంబంధించిన వాటిలో వైద్యులు ఉంటే అవసరమైన పరికరాలు లేవని, పరికరాలు ఉంటే వైద్యులు లేరన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని నమ్ముకుని వచ్చే నిరుపేద ప్రజలకు చేదు అనుభవాలు ఎదురవుతున్నాయని, వైద్యం కోసం గోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రభుత్వ ఆసుపత్రుల సమస్యలు, ఇబ్బందులను గాలికి వదిలేసిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు, ఇబ్బందులను తొలగించడానికి కృషి చేయాలని, అలాగే వైద్యుల, సిబ్బంది కొరతను తీర్చడానికి తక్షణం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, రమా రెడ్డి, అప్పం మధు, కైలాసకొటి గణేష్, పల్లపు రవి, మోతె స్వామి, అశోక్, శ్రీవర్ధి ప్రవీణ్, యగ్గని చందు, మోడం రాజు, ఇటుకాల స్వరూప, రాకేష్ ఠాకూర్, కొమ్ము అశోక్, బూరుగుపల్లి రాము, కనుమల్ల లక్ష్మి, కేశపురం శ్రావణి, ముకుందా సుధాకర్, కొండపర్తి ప్రవీణ్, అప్పాల రవిందర్, రామస్వామి, ఉడుగుల మహేందర్, శరత్, విజయ్, శివ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పాటుకు పాడి గేదే మృతి..



**జమ్మికుంట, జూన్ 12( మన వార్త ప్రతినిధి):**
ఉరుములు మెరుపులతో కూడిన వర్షంతో పాటు పిడుగు పడి పాడి గేద మృతి చెందింది.జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన గొర్ల ముత్యాలు కు చెందిన పాడి గేద గురువారం ఉరుమురు మెరుపులతో కూడిన వర్షం రావడంతో పాటు చెరువు సమీపంలో ఈత చెట్టు వేప చెట్టు మధ్యలో పిడుగు పడటంతో అక్కడే ఉన్న పాడి గేద మృతి చెందింది. మృతి చెందిన గేద విలువ 40 వేల రూపాయలు ఉంటుందని ముత్యాలు తెలిపారు. ఆర్థికంగా ప్రభుత్వం చేయూతనందించాలని కుటుంబ సభ్యులు కోరారు.

# కర్రతో దాడి వ్యక్తికి తీవ్ర గాయాలు..


**జమ్మికుంట, జూన్ 12( మన వార్త ప్రతినిధి):**
కర్రతో దాడి చేయగా వ్యక్తికి తీవ్ర గాయాలయ్యని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. సిఐ వివరాల ప్రకారం జమ్మికుంట మున్సిపాలిటీకి కొత్తపల్లి కి చెందిన కసుబోజుల వెంకటేశ్వర్లు (వెంకన్న) ఇంటికి బుధవారం అర్ధ రాత్రి జమ్మికుంట పట్టణానికి చెందిన దేశిని కోటేశ్వర్ (కోటి )అనే వ్యక్తి వెల్లి రాబోయే ఎన్నికల్లో తనకు మద్దతుగా వుండాలని బెదిరిస్తూ కర్రతో వెంకన్నపై దాడి చేయగా తలకు తివ గాయం అయినదని, మరో గుర్తు తెలియని వ్యక్తి చేతులు పట్టుకున్నాడని,అడ్డు వచ్చిన తన భార్యను కూడా కోటి కర్రతో కొట్టాడని వెంకన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## జాతీయ రహదారి పనుల్లో నాణ్యత లోపం..వారం రోజులకే గుంతలు



**వాజేడు జూన్ 12 మనవార్త**
ములుగు జిల్లా వాజేడు మండలం కడెకల్ గ్రామ శివారు నుండి టేకులగూడెం గ్రామం తెలంగాణ ఛత్తీస్గడ్ రాష్ట్ర సరిహద్దు వరకు 12 కిలోమీటర్ల జాతీయ రహదారిపై తారు రోడ్డు రెండు లేయర్లు వేయుటకు 9 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయి.జాతీయ రహదారిపై నాణ్యత లోపంతో నాసిరకంగా కాంట్రాక్టర్ తారు రోడ్డు రెండు లేయర్ లుగా నిర్మిస్తున్నాడు.తారు రోడ్డు ఫినిసింగ్ లేయర్ వేసిన వారం రోజులకే కడెకల్ గ్రామం నుండి కృష్ణాపురం గ్రామం వరకు పగుళ్ళ,గుంతలు పడ్డాయి.జాతీయ రహదారి తారు రోడ్డు పనులు చేస్తున్నప్పుడు ఎన్ఎచ్ ఇంజనీర్ లు,జాతీయ రహదారి అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతోనే నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో పగుళ్ళ,గుంతలు పడ్డాయాని ఏజెన్సీ ప్రాంతం ప్రజలు అంటున్నారు.సంవత్సరాలు చెక్కు చేదారకుండా ఉండాల్సిన జాతీయ రహదారులు తారు రోడ్డు వేసిన వారం రోజులకే పగుళ్ళు,గుంతలు పడ్డాయాని ఇప్పటికైనా నేషనల్ హైవే ఇంజనీర్లు,అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తాగు చర్యలు తీసుకొని జాతీయ రహదారిపై మరల కాంటాక్టర్ తో తారు రోడ్డు వేయించలని వాహనదారులు, ప్రయాణికులు,మండలం ప్రజలు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ..



**జమ్మికుంట, జూన్ 12 ( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 22 వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్దిదారుల భూమిలో ఇంటి నిర్మాణం కొరకు గురువారం మాజి సర్పంచ్ పొనగంటి మల్లయ్య ముగ్గు పోసి భూమి పూజ చేశారు. ఇందిరమ్మ గృహ నిర్మాణం చేపట్టే లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య తోపాటు పార్టి నాయకురాలు పిడుగు భాగ్యలక్ష్మి, గల్లి ప్రతాప్, పాతకాల ప్రవీణ్,సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# పరశురామ్ ను పరామర్శించిన ప్రణవ్..



**జమ్మికుంట, జూన్ 12( మన వార్త ప్రతినిధి):**
కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మండల అధ్యక్షుడు వీరమనేని పరశురామ్ తల్లి లింగమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు గంద్రపల్లిలోని తన నివాసానికి వెళ్లి పరామర్శించారు.అనంతరం లింగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రహీంఖాన్ పేట ఆదర్శ పాఠశాలలో తెలుగు,సోషల్ అధ్యపాకుల దరఖాస్తులు ఆహ్వానం



**ఇల్లంతకుంట జూన్ 12 (మన వార్త ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట గ్రామం ఆదర్శ పాఠశాలలో గంటల ప్రతిపాదికన బోధించడానికి అర్హత కలిగిన ఉపాధ్యాయుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ గంగాధర్ గురువారం రోజున ఒక ప్రకటనలో తెలియజేశారు. ఖాళీగా ఉన్న సబ్జెక్టులు 1.(తెలుగు పి.జి.టి)2. (సోషల్ టీ.జి.టీ) వివరాల ప్రకారం తెలుగు పి.జి.టి కొరకు సంబంధించిన పీజీ,బీ.ఈడీ చేసి ఉండాలి.సోషల్ టి.జి.టి కొరకు డిగ్రీతోపాటు టెట్ అర్హత కలిగి ఉండాలి.ఈ సబ్జెక్టులకు సంబంధించిన దరఖాస్తు స్వీకరణకు గడుపుతేది జూన్ 17 తారీకు.18 తారీకు రోజున ఇంటర్వ్యూ జరుగుతాయని ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ బయోడేటా పత్రలతో తో హాజరు కాగలరని ప్రిన్సిపాల్ గంగాధర్ తెలిపారు.

# విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యం




**-ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు..**
**-జయగిరి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తులు అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు...**

**హసన్ పర్తి జూన్ 12(మనవార్త ప్రతినిధి):** విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని ఎవరైనా ఏదైనా సాధించాలనుకుంటే అది చదువుతోన మాత్రమే సాధ్యమవుతుందని గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. నేటి నుండి ప్రభుత్వ పాఠశాలలో బడులు పున ప్రారంభం సందర్భంగా హసన్పర్తి మండల పరిధిలోని జయగిరి ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు నోట్ పుస్తకాలను ఎమ్మెల్యే నాగరాజు అందజేశారు.తొలుత ఎమ్మెల్యే నాగరాజు ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం పాఠశాల మౌలిక సదుపాయాల కోసం ప్రహరీ గోడ మరుగుదొడ్ల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకి వినతి పత్రం అందించారు.తదనంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు పాఠశాల తరగతి గదులు తెరుచుకోకముందే పాఠశాలకు విద్యార్థులు చదువుకునే పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు విద్యార్థినీ విద్యార్థులకు దుస్తులను పాఠశాలకు చేర్చిందని ఇక విద్యార్థులు తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు పోవద్దని అప్పులు చేసి ఇబ్బందులు పడకూడదని ప్రభుత్వ పాఠశాలల్లోనే అర్హత కలిగిన ఉపాధ్యాయులతో విద్యను అందిస్తున్నారని కాబట్టి ప్రైవేటు పాఠశాలలో పది అక్షరాలు నేర్చుకున్న అంతే ప్రభుత్వ పాఠశాలలో రెండు అక్షరాలు నేర్చుకున్న దానితో సమానమని ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నరు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన భోజనం విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులను తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందని కాబట్టి విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు పోవద్దని రానున్న కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లోనే పోటీతత్వం ఉంటుందని ప్రైవేటు బడులను ప్రైవేటు పాఠశాలల వైపు కన్నెత్తి చూడకుండా ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులు రావాలని సూచించారు. మన వర్ధన్నపేట నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తల్లిదండ్రులు పిల్లలను చెడు మార్గంలో గంజాయి చెడు వచనాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు పిల్లలపై పర్యవేక్షణ ఉండాలని అలాగే వారి విద్యా విధానాన్ని గమనిస్తూ ఉపాధ్యాయులకు వివరణ తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేసి అనేక పాఠశాలలో ప్రహరీ గోడ మరుగుదొడ్లు త్వరలోనే నా సిడిఎఫ్ ఎదురునుంచి కేటాయించి పనులు పూర్తిచేసే పాఠశాలను అన్ని వసతులు కల్పించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ ఎఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రైతు రాజు,పల్లె దయాకర్,రాజీవ్ గాంధీ,హాసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షుడు దయాకర్,ఎంఈఓ రాజిరెడ్డి,ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి,గ్రామ స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,పిల్లలు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై గుండు ముత్తయ్య గౌడ్ దిగ్భ్రాంతి



**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి**
గుజరాత్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదంపై టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి బిఆర్ఎస్ మండల నాయకులు గుండు ముత్తయ్య గౌడ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్తున్న విమానం జనావాసాలపై కుప్పకూలిన ఘటన తన హృదయాన్ని కలిచి వేసిందన్నారు. విమాన ప్రమాదంలో ప్రయాణికులు , స్థానికులు , మెడికోలు మరణించడం అత్యంత దురదృష్టకరం అన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని , ఈ విషాదాన్ని భరించే శక్తి బాధిత కుటుంబాలకు లభించాలని ప్రార్థించారు. చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# లోతట్టు ప్రాంతాల్లో నీటి నిల్వ ఉండకుండ చర్యలు..




**జమ్మికుంట, జూన్ 12( మన వార్త ప్రతినిధి):**
100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లో నీటి నిల్వలు ఉండకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. గురువారం లోతట్టు ప్రాంతాల్లో కమిషనర్ మహమ్మద్ అయాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ రానున్న వర్ష కాలం దృశ్య లోతట్టు ప్రాంతాలు కొత్తపల్లి, రామన్నపల్లి, హౌసింగ్ బోర్డు కాలనీ, అంబేద్కర్ కాలనీ ప్రాంతాలలో షిల్ట్ ను తొలగించి, వరద నీరు ఎక్కడ ఆగకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భారీ వర్షాలు సంభవించినప్పుడు లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండి, మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని, వర్షా కాలంలో దోమలు అధికంగా ప్రబలే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు పాటించాలని కమిషనర్ మహమ్మద్ అయాజ్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈలు నరేష్, వికాస్ శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో 4గేదెలు మృతి



**హసన్ పర్తి జూన్ 12(మనవార్త ప్రతినిధి):** హసన్ పర్తి మండలం మల్లారెడ్డి పల్లి గ్రామంలో విద్యుత్ షాక్ తో ఆరు గేదెలు మృతి చెందాయి.వీటిలో గ్రామానికి చెందిన బూరుగు రమేష్ కు రెండు గేదెలు, బూరుగు నవీన్, బూరుగు సందీప్,బూరుగు కుమార్,కుంభం భగవాన్ రెడ్డి లకు చెందిన ఒక్కొక్క గేదె లు ఉన్నాయి.రోజూ లాగే గేదెలు పొలాల్లోకి మేతకు వెళ్లాయి.విద్యుత్ వైరు కిందకి జారిపడి ఉండడంతో ఈ ప్రమాదం జరిగింది.గేదెలు విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఆరు గేదెలు చనిపోయాయని బాధితులు తెలిపారు.ఒక్కో గేదె విలువ 80వేలు ఉంటుందని బాధితులు తెలిపారు.ప్రభుత్వం తరపున ఎక్స్ గ్రేసీయా చెల్లించి రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ హసన్ పర్తి మండల అధ్యక్షులు బండి రజినీ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.